# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ప్రతిమారెడ్డి

## పరిగి ఎమ్మెల్యే సతీమణి ప్రతిమారెడ్డి

పరిగి, అక్టోబర్ 29: పరిగి నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి అన్నారు. ఆదివారం పరిగి పట్టణం లోని 4, 5 వార్డుల్లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ పరిగి అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.40కోట్లు మంజూరు చేయగా, రూ. 25కోట్ల పనులకు టెండర్లు ఆహ్వానించగా, మిగతా పనులు వివిధ దశలలో కొన సాగుతు న్నాయని చెప్పారు. మరోసారి ఎమ్మెల్యే గా మహేశ్‌రెడ్డిని గెలిపించి అభివృద్ధికి సహకరిం చాలని కోరారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రాధాన్యతా క్రమంలో పనులు కొనసాగుతు న్నాయన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందించడం ద్వారా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేసిందన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ ప్రచా రంలో భాగంగా ఆడపడుచులకు బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటు వేయా లని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకురాళ్లు లక్ష్మి, అనూష పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై దిగజారుడు వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు

మహ్మదాబాద్, అక్టోబర్ 29: పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి పై కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని ఉమ్మడి మండల బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యానాయక్, భిక్షపతిలు మాట్లాడుతూ శనివారం పరిగిలో జరిగిన బస్సు యాత్రలో కరెంటు పోయినందుకు మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిని అగౌరవ పరిచే మాటలు మాట్లాడారన్నారు. మహేశ్‌రెడ్డి రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా ప్రజా సేవలో ఉన్నారని వారిని ఎదుర్కొనే దమ్ము ధైర్యం లేక ఏదో రకంగా బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిల బలం చూసుకుని రెచ్చిపోయి ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తే నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్ని స్కీంలు తెచ్చినా ఎన్ని గ్యారంటీలు తెచ్చినా ఇటువంటి రేవంత్‌రెడ్డిలు ఎంత మంది వచ్చినా ఎన్ని జిమ్మిక్కులు చేసినా పరిగి ప్రజలు కొప్పుల మహేశ్‌రెడ్డి వెనకాలే ఉన్నారన్న సంగతి మర్చిపోవద్దన్నారు. మళ్లీ మహేశ్‌రెడ్డి పై ఈ రకంగా మాట్లాడితే బీఆర్ఎస్ కార్యకర్తలు ఎక్కడికక్కడే అడ్డుకుని తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ మాధవీరాజ్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఉమ్మడి మండల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భయంలేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి



పారామిలిటరీ బలగాలతో కలిసి కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

పెద్దేముల్, అక్టోబర్ 29 : రానున్న అసెంబ్లీ ఎన్ని కల ప్రక్రియలో భాగంగా ఓటర్లు ఎలాంటి బెది రింపులకు, భయభ్రాంతులకు లోనుకాకుండా, నిర్భయంగా ఓటు వేసే విధంగా వారిలో ఆత్మవి శ్వాసాన్ని నింపేందుకు భద్రత పరంగా పూర్తిస్థా యిలో భరోసా కల్పించడానికి గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్, రూరల్, టౌన్ సీఐలు రాంబాబు, రాజేం దర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో స్థానిక ఎస్ఐ ఎం.కాశీనాథ్ ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండా పారామిలిటరీ బలగాలతో, ఆయా మండలాల ఎస్ఐలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు.

ఈ సందర్భంగా తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్, సీఐలు రాంబాబు,రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లను బెదిరింపు లు,భయభ్రాంతులకు గురిచేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటర్లు ఎన్ని కల ప్రక్రియలో భాగంగా ఆత్మవిశ్వాసంతో,నిర్భ యంగా, ఎలాంటి బెదిరింపులకు భయపడ కుండా ప్రశాంత వాతావరణంలో భారత రాజ్యాంగంలో కల్పించిన ఓటు హక్కును విని యోగించుకోవాలన్నారు.ఎవరైనా,ఎక్కడైనా, ఏ పరిస్థితులలో అయినా ఓటర్లను భయపెట్టినా, బెదిరింపులు, భయభ్రాంతులకు పాల్పడిన స్థాని కంగా ఉన్న పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఓటర్లు ఓటరు ప్రక్రియలో భాగంగా సూచించిన తేదీని,సూచించిన సమ యానికి ఆత్మవిశ్వాసంతో, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అం దుకు పోలీసుశాఖతరపున,పారామిలిటరీ బల గాల తరపున పూర్తిస్థాయిలో ఓటర్లకు భద్రతను కల్పించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ లో భాగంగా ప్రజలు,వివిధ పార్టీ నాయకులు ఎన్నికల నియమావళిని పాటిస్తూ పోలీసు వ్యవ స్థకు సహకరించాలన్నారు. ఫ్లాగ్‌మార్చ్‌లో పారా మిలిటరీ డీఎస్పీ పవన్,ఎస్ఐ పసాంగ్ లామా, సివిల్ ఎస్ఐలు ఎం.కాశీనాథ్, మధుసూదన్ రెడ్డి, అరవింద్,ఎఎస్ఐ నారాయణ,పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్‌లో కారు జోరు



కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దౌల్తాబాద్, అక్టోబర్ 29: గ్రామాల్లో బీఆర్ఎస్‌కు మద్దతు వెల్లు వెత్తు తున్నదని బీఆర్ఎస్ నాయకులు ఎంపీపీ విజయ్‌కుమార్, జడ్పీటీసీ విజయ్ కుమార్ అన్నారు. దౌల్తాబాద్ మండలంలో వారు ఆదివారం ఇంటింటి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి గెలిపించాలని కోరా రు. కొడంగల్ ప్రగతిని వివరిస్తూ కారుగుర్తుకే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిం చారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా ఒరిగేది ఏమి లేద న్నారు. ప్రజా సమస్యలు పట్టని కాంగ్రెస్ నాయకులకు ఓట్ల సమయంలో ఊర్లకు వస్తారని, ఆ తర్వాత కన్పించరని విమర్శించారు.కొడంగల్ నియో జకవర్గంలో గ్రామాలు అభివృద్ధివైపు పరుగులు తీస్తుంటే కాంగ్రెస్ నాయకు లు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సర్పం చులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కండక్టర్‌పై దాడి ఘటనపై కేసు నమోదు

దౌల్తాబాద్, అక్టోబర్ 29: నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం మొగల్‌మడ్క గ్రామానికి చెందిన కండక్టర్ జగదీశ్ విధులు నిర్వహించే దుకు శనివారం మధ్యాహ్నం సమయంలో బైక్‌పై మద్దూర్ వెళుతుండగా దౌల్తాబాద్ మండలం బాగ్యతండా గేటు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తు లు మారణాయుధాలతో దాడి చేసిన ఘటనపై కేసు నమోదు చేశారు. ఆదివారం బాధితుడి కుమారుడు మౌనీష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు దౌల్తాబాద్ ఎస్ఐ రమేశ్‌కుమార్ తెలిపారు. దాడి సమయంలో చుట్టుపక్కల పంట పొలాల్లో ఉన్న వారు ఒక్కసారిగా రావడంతో దుండగులు పరారైనట్లు వారు తెలి పారు. బాధితుడిని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మద్దూర్ దవాఖానకు తరలించగా పరిస్థితి విషమించడంతో మహబూబ్‌నగర్ ప్రభు త్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు వారు తెలిపారు.

## లైసెన్స్‌డ్ రివాల్వర్లు పోలీస్‌శాఖకు అందజేత

వికారాబాద్, అక్టోబర్ 29 : ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం అను మతితో కూడిన తుపాకులు(గన్ లైసెన్స్) కలిగి ఉన్న వ్యక్తుల నుంచి అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తుపాకులు పోలీస్ అధికారులకు డిపాజిట్ చేసినట్లు ఎస్పీ కోటిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రజాస్వామ్య బద్ధంగా, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క ఓటరూ ఎలాంటి ఇబ్బంది లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. గన్ లైసెన్స్‌లు కలిగిన 218 వ్యక్తుల నుంచి 218 తుపాకులను డిపాజిట్ చేయించామన్నారు.

## ఎమ్మెల్యే తనయుడి ప్రచారం



హితీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు

బొంరాస్‌పేట, అక్టోబర్ 29 : ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా ఆయన తనయుడు హితీశ్‌రెడ్డి ఆదివారం మండలంలోని బొంరాస్‌పేట, మదన్‌పల్లి, సాలిండాపూర్, బురాన్‌పూర్, తండాల్లో ప్రచారం నిర్వహిం చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ఎమ్మెల్యే చేసిన అభి వృద్ధిని ఆయన ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి మరోసారి నరేందర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి హితీశ్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రావణ్‌గౌడ్, మండల యూత్ అధ్య క్షుడు మహేందర్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని చౌదర్‌పల్లిలో మాజీ వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, పార్టీ నాయకులు అంజిలయ్య తదిత రులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని ప్రజ లకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.

## కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లోకి ..



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎంపీపీ మల్లేశం , నాయకుడు అనిల్‌రెడ్డి

పూడూరు, అక్టోబర్ 29: తెలంగాణ రాష్ట్రాభివృద్ధి సీఎం కేసీఆర్ తోనే సాధ్యమని ఎంపీపీ మల్లేశం పేర్కొన్నారు. ఆదివారం పూడూరు మండలం లోని అంగడి చిట్టంపల్లి, పూడూరు, మీర్జాపూర్ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎంపీపీ మల్లేశం, పార్టీ రాష్ట్ర నాయ కుడు అనిల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి సీఎం కేసీఆర్ రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. త్వరలో జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో అంగడి చిట్టంపల్లి గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన రైనాచంద్, శ్రీను, ఆశోక్, బందె య్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బి.విఠలయ్య,కె.ప్రవీన్, ఎం.రాములు, అంజయ్య, కిష్టయ్య, మల్లేశ్, రాజు, రవిగౌడ్ పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో గెలిపించాలి



కోస్గి పదో వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు

కోస్గి, అక్టోబర్ 29: కొడంగల్ నియోజకర్గ ఎమ్మెల్యేగా పట్నం నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఈజీఎస్ స్టేట్ డైరెక్టర్ నాగులపల్లి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం కోస్గి మున్సిపల్ పరిధిలోని 10వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు పట్నం నరేందర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలోని అంశాలను కాలనీ వాసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రస్తుం అనితాబాల్‌రాజ్, నాయకులు హన్మం తు, ఎర్ర కిష్టప్ప, కుంద్రు విజయ్‌కుమార్, నర్సింహులు పాల్గొన్నారు.